25)సామంతం/ఆనందభైరవి ... పెదతిరుమలాచారి కృతి

ప|| అందులోనె వున్నావాడు ఆది మూరితి | అందరాని పదవియైన నందిచ్చు నతడు ||

చ|| ఘనులిండ్ల వాకిళ్ళు కావ బొయ్యే జీవుడా | కని నీ యాత్మ వాకిలి కావరాదా |
యెనసి పరుల రాజ్య మేలబొయ్యే జీవుడా | అనిశము నీ మనో రాజ్యము నేలరాదా ||

చ|| చెలుల రూపము లెల్ల చింతించే జీవుడా | చెలగి నీ రూప మేదో చింతించ రాదా |
కెలన సుఖములు భోగించేటి జీవుడా | పాలసి సుజ్ఞానము భోగించరాదా ||

చ|| చేవ సంసారాన బలిసిన యట్టి జీవుడా | భావపు టానందాన బలియ రాదా |
కోవరపు సంపదల కోరేటి జీవుడా | శ్రీ వేంకటేశుని సేవగోర రాదా ||